మహారాష్ట్ర రాజ్య మాధ్యమిక మరియు మాధ్యమికోన్నత శిక్షణ మండలి, పుణె

# కృత్య పుస్తకము

## 10 వ తరగతి

## తెలుగు ప్రథమ భాష



# 1. కృత్యపత్రిక – వివరణ

'కృత్యం' అనగా క్రియ, ప్రక్రియ మానసిక ప్రక్రియ మున్నగు అర్థములు గలవు 'ఆంగ్లంలో' కృత్యాన్ని 'Activity' అంటారు. "An activity means an educational procedure designed to stimulate learning by first hand experience."

'కృత్యం' అనునది నైపుణ్యాలతో కూడినది. ప్రస్తుతమున్న ప్రశ్నపత్రికను 'కృత్యపత్రిక' అంటారు. ఇందులోవున్న ప్రశ్నలను 'కృత్యాలు' అంటారు. ఈ కృత్యాల ద్వారా విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను (వినడం, చదవటం, రాయడం, మట్లాడడం) పెంపొందించుకొనును. నైపుణ్యం అనునది మానసిక ప్రక్రియ, శారీరక ప్రక్రియ కాదు.

కృత్యాలు నిజజీవితానికి సంబంధించినవై యుండును. ఇందులో విద్యార్థి సొంత అభిప్రాయానికి ప్రాముఖ్యత నివ్వబడినది. కృత్యపత్రిక చాలా ఆకర్షణీయంగా నుండుట వలన విద్యార్థి దానిని చూచుటతోడనే ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని పొంది, తక్కువ శ్రమకు లోనగును.

కృత్యాల ద్వారా విద్యార్థిలో నైపుణ్యాభివృద్ధి, ఆత్మస్థైర్యము, నిర్ణయాధికారము పెరుగును, అంతేగాక పఠన కౌశల్యం, ఆలోచనా శక్తి పెరుగును.

కృత్యాలను నేర్చుకొనుట వలన విద్యార్థి జవాబులును కంఠస్థం చేయనవసరం లేదు. కృత్యపత్రిక యందు ఎందుకు, ఏమి, ఎట్లు, ఎవరికి, ఎక్కడ, మొదలగు ప్రశ్నరూపములు తక్కువగా నుండుట వలన విద్యార్థికి పరీక్షా భయము తొలగిపోవును, తప్పిపోతానన్న భయము, 0 మార్కులు వస్తాయన్న సందేహం తొలగిపోవును:

# 2. కృత్యపత్రికలో వచ్చిన మార్పులు

1) ప్రశ్నార్థక పద్ధతికి స్వస్తి.
2) వివిధ రకాల కృత్యాలు నేర్చుకొనడం.
3) నిజజీవితానికి దగ్గరగా లేఖన సామర్థ్యం.
4) కృత్యపత్రికను ఆకర్షణీయ పద్ధతిలో అందించడం.
5) విద్యార్థి నేర్చుకోవడానికి, ఉపాధ్యాయుడు పరీక్షించడానికి మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించడం.
6) పఠన, లేఖన నైపుణ్యాల మీద ఎక్కువ దృష్టి పెట్టడం.

# 3. వివిధ రకాల కృత్యాలు

- ఎవరు ఎవరితో పలికిరి.
- కుండలీకరణంలో పదాలను ఇచ్చి ఖాళీలను పూరించుట.
- జతపరచుట
- అల్లిక ఆధారంగా అంశములను వివరించుట
- తప్పు/ఒప్పులు
- వాక్యాల అమరిక
- భాషాభాగములు గుర్తించుట, సొంతవాక్యాలు, సమానార్థకములు, వ్యతిరేకార్థకములు, ప్రత్యయాలకు విభక్తులు రాయడం, ప్రకృతివికృతులు
- ఖాళీలు పూరించుట
- సరైన సమాధానాన్ని గుర్తించుట.
- స్వీయస్పందన/స్వీయవ్యక్తీకరణ మొదలగు రూపములు.

# 4. ప్రశ్నపత్రికను మార్పు చేయవలసిన ఆవశ్యకత

ప్రస్తుతమున్న ప్రశ్నపత్రిక స్థానంలో 'కృత్యపత్రిక' రావడం జరుగుతున్నది.

1) ఈ పద్ధతి ద్వారా విద్యార్థి తన ఆలోచనలను స్వేచ్ఛగా ప్రకటించవచ్చును.
2) విద్యార్థి నాల్గు రకాల నైపుణ్యాలను పెంపొందించుకొనును.
3) కృత్యాలను అభ్యసించుటవలన శబ్దసంపద పెరుగును.
4) కృత్యపత్రిక అందమైన బొమ్మలు, పట్టికలు, అల్లికలు మొదలగు వాటితో కూడి యుండుట వలన, ఇది చాలా ఆకర్షణీయంగా నుండి విద్యార్థికి ఆహ్లాదాన్ని, ఆనందానుభూతిని కల్గించును.
5) ప్రశ్నలు విద్యార్థికి భయాన్ని కల్గిస్తాయి.
6) ఏమిటి, ఎప్పుడు, ఎలా, ఎందుకు, ఎక్కడ, ఎవరు అనుప్రశ్నార్థక పద్ధతికి తక్కువ పరిధి.
7) మూల్యమాపనం స్థానంలో నిర్మాణాత్మక పద్ధతి.
8) ఉత్తీర్ణులు కావడం/కాకపోవడం మొదలగు పరిస్థితులు/కారణాలు చీకాకుపరుస్తాయి.
9) విద్యార్థులను తెలియని విషయాలు తెలుసుకోవడానికి ప్రోత్సహించుట.
10) పరీక్షలు అనేవి ఉత్సాహంగా పాల్గొనేలా ఉండాలి.
11) నిజజీవితానికి దగ్గరగా పరీక్ష.
12) అధిక ప్రమాణంలో వున్న ఆలోచనా నైపుణ్యాలు.
13) సహజత్వానికి దగ్గరగా పరీక్షలు.
14) '0' మార్కుల గురించి భయాన్ని తొలగించవచ్చు.
15) ఒకరితో ఒకరు చర్చించుకొనే పద్ధతి.
16) పాఠ్యభాగ పరిచ్ఛేదాల మీద పరీక్ష.
17) విద్యార్థి కేంద్రబిందువు.
18) పరీక్షలు పరీక్షించడం కోసం కాదు.
19) అనియత పరీక్ష (Informal testing)
20) నేర్చుకోవడం, పరీక్షించడం అన్నవి సులభంగా, శ్రమ లేకుండా వుండడం.

# 5. సందేహాలను తొలగించుట

1) పాఠ్యపుస్తకం/హస్తపుస్తకంలోనున్న కృత్యాలు కాకుండా, వివిధ వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యానికి సంబంధించిన పుస్తకములు చదివి అందులో పిల్లల కృత్యాలకు ఉపయోగపడే ఉదాహరణలు గ్రహించి విద్యార్థి సందేహాలను వివిధ రకాల కృత్యాల ద్వారా తొలగించవచ్చును.
2) కృత్యపత్రికలో సందేహాలు వస్తే వాటిని వేర్వేరు రకాల నైపుణ్యాల ద్వారా వివిధ రకాల కృత్యాలతో తొలగించవచ్చును.
3) వివిధ రకాల అల్లికలు, స్వీయస్పందనలు మొదలగు కృత్యాల ద్వారా కూడా విద్యార్థి సందేహాలను తొలగించవచ్చును.
4) మరికొన్ని సందేహాలను లేఖన నైపుణ్యాల ద్వారా కూడా తొలగించవచ్చును.

# 6. మార్పు అనంతరం బోధన విధానం

పూర్వం ఉన్న ప్రశ్నపత్రిక స్థానంలో ఇప్పుడు 'కృత్యపత్రిక' వచ్చినది. అందువలన ఉపాధ్యాయులు వివిధ రకాల కృత్యాలను విద్యార్థులకు నేర్పి, అభ్యాసం చేయించవలసి వుంటుంది.

ఇందులో విద్యార్థి కేంద్రబిందువు. అందువలన ఉపాధ్యాయులు కేవలం సూచనలిచ్చిన వాటి సహాయంతో విద్యార్థి కృత్యపత్రికను పరిష్కరించుకొనును. ఉపాధ్యాయులు ఇందులో విద్యార్థికి పఠనాశక్తిని పెంపొందించవలయును. దానిలో వచ్చిన కృత్యాలను విద్యార్థి తన ఆలోచనా శక్తిచే సాధించుటకు ప్రయత్నించును. కృత్యాలను ఉపాధ్యాయులు గద్యపద్యములందు, అపఠిత గద్యమునందు, ఉపవాచకమునందు, వ్యాకరణమునందు, లేఖనసైపుణ్యంనందు అభ్యాసము చేయించవలసి యుండును.

మొదట ఉపాధ్యాయులు ఏదైనా ఒక గద్యభాగాన్ని గ్రహించి, దానిని చదివి వినిపించవలెను. ప్రతి పరిచ్ఛేదమునకున్న స్వతంత్ర ప్రతిపత్తిని, ప్రాముఖ్యతను తెలియచేయవలెను. పిదప వివిధ కృత్యాలనిచ్చి, విద్యార్థులను జవాబులను తయారుచేయమని అడగవలెను. విద్యార్థులు తమ ఆలోచనాశక్తినుపయోగించి, తొందరగా ఆకృత్యాలను సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి పరిచ్ఛేదములను మరికొన్నిటిని ఇచ్చి, వాటి క్రింద కృత్యాలనిస్తే విద్యార్థులు వాటిని కూడా సాధించుటకు ప్రయత్నించుదురు. ఇలాంటి కృత్యాలన్నింటిని విద్యార్థి తన పఠనాశక్తిచే సాధించుట వలన ఈ పద్ధతి విద్యార్థికి చాలా సులభంగా, ఉత్సాహంగానుండి, ఆహ్లాదాన్ని కల్గించును. ఉపాధ్యాయులు కేవలం సలహాలు, సూచనలద్వారా విద్యార్థిని ఈ పద్ధతి ద్వారా తర్ఫీదు చేయవలెను.

# 7. నమూనా కృత్యాలు (Specimen Activities)

## గద్యభాగం

### 1. ఏమో చెప్పలేం

Q.1. కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన సరైన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)

(1) మనం చెప్పలేని విషయాలను గురించి ఇతరులు సరిగా చెప్పినపుడు మనకు వారిపై ________________ ఏర్పడుతుంది.

(2) కొన్ని విషయాల్లో మనం ఇతరుల ________________ పై ఆధారపడతాం.

(3) ఒక్కోసారి ________________ పోతుంది కూడాను.

(4) సున్నంనోట్లో పెట్టుకుంటే నోరంతా ________________

(జబ్బు, పొక్కుతుంది, తెలివితేటలు, గురి)

గద్యము : 31వ పుట మొదటి పేరా ''జీవితమంతా ........ నుంచి 4వ పేరా తెలుసుకోవచ్చు'' వరకు.

(ఇ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) జబ్బు పోతుందిలే అమ్మా!

(2) పాలు, మజ్జిగ చూట్టానికి ఒకటిగానే ఉంటాయి.

(3) మనలో శక్తి వాడిలో ఏదో ఉంది కదా అనుకుంటాం.

(4) మనం చెప్పలేని విషయాలు కూడా చెప్పేస్తామంటారు.

| | |
|---|---|
| (ఉ) కింది వాక్యంలో గుర్తింపబడిన పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయండి: | (2) |
| మనకన్నా అమ్మమ్మ బాగా చెప్పగలుగుతుంది. | |
| (1) మన = ☐ (2) చెప్పగలుగుతుంది = ☐ | |

| | |
|---|---|
| (ఋ) స్వీయవ్యక్తీకరణ: | (2) |
| పై గద్యంలో రచయిత చెప్పదలచిన విషయాన్ని 8-10 వాక్యాల్లో మీ సొంతమాటల్లో తెలియజేయండి. | |

## 2. పశ్చాత్తాపం

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

| | |
|---|---|
| (అ) కింది వాక్యాల్లోని తప్పొప్పులను గుర్తించి రాయండి: | (2) |
| (1) వెళ్ళలేక వెళుతున్న మబ్బును చూస్తే సముద్రానికి నవ్వు వచ్చింది. ( ) | |
| (2) మబ్బు దిగులుగా వుంది. ( ) | |
| (3) భూమి మీద జీవం ఉండటానికి కారణం గాలి. ( ) | |
| (4) మనం మళ్ళీ తప్పకుండా కలుస్తాం అన్నది సముద్రం మబ్బుతో. ( ) | |

గద్యము : పుట 35 మొదటి పేరా "వెళ్ళలేక ...... నుంచి 6వ పేరా కొంచెంగా ఎక్కువ చేస్తూ"... వరకు.

| | |
|---|---|
| (ఇ) కింది ఖాళీలకు సరైన సమాధానం గుర్తించి రాయండి: | (2) |
| (1) నీ కోసం ________________ వాళ్ళు చాలా మంది ఉన్నారు. | |
| (అ) బాధపడేవాళ్ళు (ఆ) ఎదురుచూస్తున్న | |
| (2) నీవు రావడం ఆలస్యమయితే జనం ________________తో చచ్చిపోతారు. | |
| (అ) దాహం (ఆ) ఆకలి | |
| (3) దిగులు దిగులుగా ఉన్న మబ్బును చూసి ________________ కూడా జాలిపడింది. | |
| (అ) పర్వతం (ఆ) గాలి | |
| (4) నువ్వు దయదలచిన సంవత్సరం సమస్త ________________ సంతోషిస్తుంది. | |
| (అ) జీవకోటి (ఆ) ప్రాణికోటి | |

| | |
|---|---|
| (ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములను రాయండి: | (2) |
| (1) వేగంగా x ☐ (2) అయిష్టం x ☐ | |
| (3) అకారణం x ☐ (4) విచారం x ☐ | |

| | |
|---|---|
| (ఋ) స్వీయవ్యక్తీకరణ: | (2) |
| సకాలంలో వర్షం కురవకపోతే ఏం జరుగుతుందని గాలి మబ్బుతో పలికిందో నీ స్వంతమాటల్లో తెలియజేయి. | |

## 3. స్వభాష

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లిక (Web) ఆధారంగా అంశాలను వివరించండి: (2)




గద్యము : 41వ పుటలో 2,3 పేరాలు “నాయనలారా ......... బదిలపఅవుడు” వరకు

(ఇ) కింది వాక్యాల్లోని తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) ధనియాలు డైజెషన్‌కు మంచిది కాదు. ( )

(2) మనకు ఇంగ్లీషు మాటలలో చెప్పినగాని ఏ అంశము కూడా మనస్సునకెక్కదు. ( )

(3) ఆంధ్రభాష వచ్చిన వానికి ఆంగ్లేయ భాషలో ఉత్తరం రాయకుడు. ( )

(4) స్వభాషాపత్రిక చూడకుండా ఆవల పారవేయుడు. ( )

(ఉ) కింది పదాలను మీ సొంతవాక్యములలో ఉపయోగించి రాయండి: (2)

(1) అధిక్షేపించు = ____________________

(2) కాలక్షేపము = ____________________

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

“ఇంగ్లీషు మాటల్లో చెప్పినగాని ఏ అంశము మన మనస్సునకెక్కదు” – స్వీయాభిప్రాయమును వివరించండి.

## 4. అత్యాశ

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)

(గొప్పవాడు, మబ్బు, పల్లకి, మంటలు)

(1) చంద్రయ్య ________________లో కూర్చున్నాడు.

(2) ప్రపంచంలో నాకంటే ________________ ఉండకూడదు.

(3) చంద్రమండలంలో కూడా ________________ పుట్టించాడు.

(4) సూర్యుణ్ణి ________________ ఒకటి అడ్డగించింది.

గద్యము : పుట సంఖ్య 45, 3వ పేరా "బతికితే అలా.... నుంచి 6వ పేరా కాబట్టి నేను మబ్బునై పోవాలి అనుకున్నాడు చంద్రయ్య" వరకు.

(ఇ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) దెబ్బకి నీరు ఆవిరై ఎగసి పోయింది.

(2) ఎండ నిప్పులు చెరుగుతునేవుంది.

(3) శక్తిని కూడదీసుకుందామన్నా తనవల్ల కాలేదు.

(4) నాకంటే సూర్యుడు గొప్పవాడా?

(ఉ) కింది వాక్యాలలో గుర్తింపబడిన ప్రత్యయాలు ఏ విభక్తులకు చెందినవో రాయండి: (2)

(1) ప్రపంచంలో నాకంటె గొప్పవాడు ఉండకూడదు.

లో = ______

(2) రెట్టించిన ఉత్సాహంతో మండిపోసాగాడు

తో = ______

(ఋ) స్వీయవ్యక్తీకరణ : (2)

"నేను సూర్యుణ్ణి అయిపోవాలని చంద్రయ్య ఎందుకు భావించాడో" మీ సొంతమాటల్లో రాయండి.

## 5. జానపద కళలు

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) వీధులలో ప్రదర్శించేవారు కనుక వీధి నాటకాలని పేరు వచ్చింది. ( )

(2) కూచిపూడివారు ప్రదర్శించేవన్నీ వీధి నాటకాలు కావు. ( )

(3) పూర్వం వినోద ప్రదర్శనలన్నీ వీధుల్లో జరిగేవి. ( )

(4) కూచిపుడిభాగవతుల వారి ఇతివృత్తాలన్నీ పురాణాలకు సంబంధించినవి కావు. ( )

గద్యము : పుట సంఖ్య 52 వీధి నాటకాలు: ఇప్పుడంటే .... నుంచి ప్రచారం పొందింది" వరకు.

(ఇ) కింది ఖాళీలకు సరియైన సమాధానం గుర్తించి రాయండి: (2)

(1) వీధి నాటకాలు ప్రదర్శించేవారిని ________________ అంటారు.

(అ) కళాకారులు (ఆ) నాట్యకారులు

(ఇ) భాగోతులు (ఈ) పగటివేషకారులు

(2) ఒకనాడు వినోద ప్రదర్శనలన్నీ ________________ జరిగేవి.

(అ) బజారులో (ఆ) వీధుల్లో

(ఇ) నగరాల్లో (ఈ) కూడలిలో

(3) కూచిపూడి భాగవతుల పేరు ________________ నాటికే ప్రచారంలో వుంది.

(అ) 15వ శతాబ్దం (ఆ) 12వ శతాబ్దం

(ఇ) 18వ శతాబ్దం (ఈ) 20వ శతాబ్దం

(4) కూచిపూడి ప్రదర్శనల్లో ప్రధానంగా పేర్కొనవలసినవి ________________ కృతులు

(అ) అన్నమయ్య (ఆ) క్షేత్రయ్య

(ఇ) త్యాగరాయ (ఈ) రామదాసు

(ఉ) కింది పదాలకు సమానార్థకములును రాయండి: (2)

(1) ఇతివృత్తం = ☐ (2) ఆధ్యాత్మికము = ☐

(3) రంగస్థలం = ☐ (4) ప్రధానం = ☐

(ఋ) స్వీయస్పందన: (2)

''వీధి నాటకాలను'' మీ సొంతమాటల్లో వివరించండి.

## 6. సన్మానం

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండళీకరణములోని సరైన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)

(దద్దమ్మ, పెద్దమ్మ, డాక్టర్లు, కాలు, నెమ్మదిగా)

(1) మత్తు తేరేసరికి ఎడమ ________________ నొప్పి తగ్గలేదు.

(2) పోలీసులకు ________________కు నిజం చెప్పినా వినే నైజం ఉండదు.

(3) నేనెంత ________________ గా చెప్పానో అతనంతగట్టిగా రెట్టించాడు.

(4) నేను మాత్రం తెలివిలేని ________________ అనుకున్నావా?

గద్యము : 59వ పేజి 5వ పేరా కుదుపులకు ...... నుంచి 11వ పేరా వెళ్ళిపోయాడు'' వరకు.

(ఇ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) జరిగిన పొరపాటు గురించి సవినయంగా విన్నవించుకున్నాను.

(2) నాకన్నా నీకే ఎక్కువ వైద్యం తెలిసినట్టుందే.

(3) విరిగిన కాలుకు బాండేజీ వేయాలని మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు.

(4) కోతిలా ఎగిరి ముఖమంతా గిల్లేద్దామన్నంత కోపం వచ్చింది.

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములను రాయండి: (2)

(1) తృప్తి x ______ (2) మెల్లగ x ______

(3) కష్టం x ______ (4) నిజం x ______

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

పై గద్యమును చదివి నీవు పొందిన రసానుభూతిని వివరించుము.

## 7. శాస్త్రం – సాంప్రదాయం

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణములోని సరియైన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)

(రోగక్రిమి, నాశనం, తులసిని, ముగ్గులు, రంగులు)

(1) వేపరోగకారక క్రిములను ______ చేస్తుంది.

(2) వాకిళ్లను పేడతో అలికి ______ అందంగా వేస్తాం.

(3) పసుపు కూడా ______ నాశిని.

(4) అనాది నుండి ______ దేవతగా పూజిస్తూ వస్తున్నాం.

గద్యము : పుట 63 ఆరవ పేరా ''మన ఇళ్ళల్లో...... నుండి 64వ పుట 4వ పేరా సంతరించుకొంది'' వరకు

(ఇ) కింది వాక్యాలలోని తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) జాతరలప్పుడు మామిడాకులు కడతారు. ( )

(2) చెక్కతలుపులకు చెదలుపట్టే అవకాశముంది. ( )

(3) తులసిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ( )

(4) పూర్వం రోగి దగ్గర తమలపాకులు ఉంచేవారు. ( )

(ఉ) కింది పదాలను మీ సొంతవాక్యాల్లో ఉపయోగించండి: (2)

(1) సంప్రదాయం = ______

(2) అరికట్టుట = ______

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

ప్రస్తుత గద్యం ద్వారా రచయిత తెలిపిన విషయాన్ని మీ సొంతమాటల్లో విశదీకరించండి:

## 8. కాంతి పుంజం

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యములను ఎవరు ఎవరితో పలికిరో రాయండి: (2)

(1) "ఈ ముంతలో సద్ది మీనాయన కియ్యి".

(2) "ఆదివారంలోగా రామచంద్రునికి గుడ్డలు కుట్టించాల"

(3) "సద్దీడ బెట్నా ఇస్కూలుకు పోయ్యేటప్పుడు తాగు"

(4) "ఎట్లమ్మా! ఎంత జెప్పినా అయివోరు ఇనలేదు"

గద్యము : పుట సంఖ్య 70లో 6వ పేరా "సాయంత్రం ఇస్కూలు .... నుంచి 12వ పేరా బయల్దేరింది' వరకు.

(ఇ) కింది ఖాళీలకు సరైన సమాధానం గుర్తించి రాయండి: (2)

(1) సినిగిపోయిన గుడ్డలు తప్ప సుమారుగా వున్న ________________ ఒక జతకూడా లేదు.

(అ) ప్యాంటుషర్టు (ఆ) లాల్చీపైజామా

(ఇ) సెడ్డిసొక్కా (ఈ) పంచ ఉత్తరీయం

(2) తలుపెనక పెద్ద బానలో వుండే ________________ కనిపించింది.

(అ) మూట (ఆ) సింతపండు

(ఇ) సంచి (ఈ) ఉప్పు

(3) అటక మీదున్న కొత్త ________________ గంపను కిందికి దించింది.

(అ) తాటాకు (ఆ) ఈత

(ఇ) ఎదురు (ఈ) నైలాను.

(4) తెల్లారకుండానే గంపనెత్తుకొని ________________కి బయలుదేరింది.

(అ) కర్నూలు (ఆ) పట్నం

(ఇ) రేవు (ఈ) సిత్తూరు

(ఉ) కింది వాక్యంలో గుర్తింపబడిన పదాలు ఏభాషాభాగములకు చెందినవో రాయండి: (2)

తల్లిదగ్గర <u>బేల</u> మొగంతో <u>నిలబడ్డాడు.</u>

(1) బేల = [ ] (2) నిలబడ్డాడు = [ ]

(ఋ) సృజనాత్మకత:                                                                                    (2)

పైగద్యం ద్వారా నీవు తెలుసుకున్న విషయాన్ని 8-10 వాక్యాల్లో నీ సొంతమాటల్లో రాయి.

## 9. మఱ్రిచెట్టు

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లికను వివరించండి: (2)




గద్యము : పుట సంఖ్య 76లో 3వ పేరా ''ఇటీవల నరసింహులు ..... నుంచి 8వ పేరా అర్భుడుతానా?'' వరకు

(ఇ) కింది వాక్యాలలోని తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) నరసింహులు గ్రామపంచాయితీ సెక్రటరీ అయ్యాడు. ( )

(2) అతనికి ఈ ఉద్యోగం వచ్చినందుకు నేను సంతోషించాను. ( )

(3) సర్వేచెట్లు వేయిస్తే త్వరగా పెరుగుతాయి. ( )

(4) అతని మాటలు వింటే నాగుండె చెఱువయ్యింది. ( )

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) అల్లరిగా = ☐ (2) లక్ష్యం లేకుండా = ☐

(3) అవసరము = ☐ (4) మిక్కిలి రోదించుట = ☐

(ఋ) స్వీయవ్యక్తీకరణ : (2)

మఱ్రిచెట్టు తనలోతాను బాధపడటానికి గల కారణాన్ని మీ స్వంతమాటల్లో వివరించండి.

## 10. హితబోధ

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను ఎవరు ఎవరితో పలికిరో రాయండి: (2)

(1) సీతారాముని భార్యను దొంగతనముగానేల తేవలసి వచ్చెను.

(2) విభీషణా! నీకా భయమక్కర లేదు.

(3) ప్రభువుల మేలు గూర్చి యే కొంచెము చెప్పకోరిక కలుగుచున్నది.

(4) నాది ఎట్లు విపరీతబుద్ధియైనది?

గద్యము : పుట సంఖ్య 83లో "సరియే ఓకోతీ.... నుండి 84 వపుటలో 3వ పంక్తి ఇక చెప్పుము" వరకు.

(ఇ) కింది ఖాళీలకు సరియైన సమాధానం గుర్తించి రాయండి: (2)

(1) హనుమంతుడు ______________ పలికినాడు.

(అ) చక్కగా (ఆ) బుద్ధిగా

(ఇ) తెలివిగా (ఈ) లెస్సగా

(2) నీ ______________ నశించుకాలము వచ్చినది.

(అ) ధైర్యము (ఆ) ఐశ్వర్యము

(ఇ) శక్తి (ఈ) బలము.

(3) రాక్షస ______________ కాలము ప్రాప్తించినదని నేననుకొంటున్నాను.

(అ) జాతి (ఆ) వినాశ

(ఇ) విముక్తి (ఈ) మోక్ష

(4) నాది ఎట్లు ______________ బుద్ధి యైనది?

(అ) సునిశిత (ఆ) కుశల

(ఇ) విపరీత (ఈ) దుష్ట

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములను రాయండి: (2)

(1) శత్రువు x ______ (2) కారణము x ______

(3) మేలు x ______ (4) అధర్మము x ______

(ఋ) స్వీయవ్యక్తీకరణ : (2)

పైగద్యము ద్వారా రావణుడు విపరీతబుద్ధిగలవాడన్న రచయిత భావనపై మీ అభిప్రాయం తెల్పండి.

## 11. వరద

Q.1 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలోని సరియైన పదాలతో అర్థవంతంగా పూరించండి: (2)

(1) మసక వెల్తుర్లో ______________ గర్జిస్తూ ఇంకా పొంగుతోంది.

(2) యానాదుల ______________ ఎగిరిపోయాయి.

(3) క్షణంలో ఓ ______________ నీళ్ళలో కలిసిపోయింది.

(4) గుండెలు చీల్చుకుపోయే కేక ______________ ఆకేక దూరమయ్యింది.

(కప్పు, కృష్ణ, క్షణంలో, గుడిసెలు, గంట)

గద్యము : పుట సంఖ్య 88 "ఇంకా తెల్లారలేదు ..... నుంచి పాలేళ్లు ఏవయినారో!" వరకు.

(ఇ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) అందరి గుండెల్లో భయం.

(2) రేవులో పడవలు గల్లంతు.

(3) పిల్లలంతా కాగితపు పడవలాట ఆడుతున్నారు.

(4) అవతలొడ్డు కానటం లేదు.

(ఉ) కింది వాక్యంలో గుర్తింపబడిన పదాలు ఏ భాషాభాగములకు చెందినవో రాయండి: (2)

పిల్లలు క్షణక్షణం పెరుగుతున్న నీటిమట్టాన్ని కొలుస్తున్నారు.

పిల్లలు = ________________ కొలుస్తున్నారు = ________________

(ఋ) స్వీయస్పందన: (2)

వరద వచ్చిననాటి భయానక దృశ్యాన్ని చదివి నీ స్పందన రాయి.

## అపరిచిత గద్యము

Q.1. (C). కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) వాహనాల నుండి వెలువడే బొగ్గుపులుసు వాయువు పర్యావరణానికి మేలు చేస్తున్నది. ( )

(2) గృహనిర్మాణాలకు, గృహోపకరణాల కొరకు చెట్లను నరికి వేస్తున్నారు. ( )

(3) మొక్కలను పెంచడం వలన ప్రాణులకు హాని కలుగుతుంది. ( )

(4) చెట్లవలన వర్షపాతం పెరుగుతుంది. ( )

వృక్షాలు మానవ జీవన స్రవంతికి మూలాధారాలు. అట్టి వాటిని గృహనిర్మాణాలకు, గృహోపకరణాల తయారీకి, వంట చెరకు కొరకు నరికి వేస్తున్నారు. అంతేకాక పట్టణాలలో, పెద్దపెద్ద నగరాలలో రోడ్లు వెడల్పు చేయడానికి కూడా చెట్లను నరికి వేస్తున్నారు.

చెట్ల కొరత వలన కాలుష్యం ఎక్కువవుతుంది. వాహనాల ద్వారా వెలువడే బొగ్గుపులుసు వాయువు పర్యావరణానికి హాని చేస్తున్నది. ఫలితంగా భయంకరమైన రోగాలు వస్తున్నాయి. చెట్లు లేకపోవటం వలన తగినంతగా వర్షాలు కురవటం లేదు. అసమతుల్య వాతావరణం వలన కొన్నికొన్ని సమయాల్లో వరదలు రావటం వల్ల ధన, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి.

వీటిని నివారించాలంటే ఒక్కటే మార్గం. అదే మొక్కలను పెంచడం. దీని వలన ప్రాణులకు ఆహారం లభిస్తుంది. మొక్కలు బొగ్గుపులుసు వాయువును పీల్చుకొని మనకు ప్రాణవాయువును ఇస్తాయి. కాలుష్యాన్ని తగ్గించి వేస్తాయి. తద్వారా రోగాలు తగ్గుతాయి. చెట్ల వలన వర్షపాతం పెరుగుతుంది. చెట్లవేర్లు భూమి లోపలికి ఉండి గట్టిగా పట్టుకోవటం వలన వరదల వల్ల ఏర్పడే భూమికోత కూడా తగ్గుతుంది. మనకు ఇన్ని ప్రయోజనాలను కలిగిస్తున్న చెట్లను రక్షించుకోవటం మనందరి కర్తవ్యం.

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

చెట్లవలన మనకు కలిగే ప్రయోజనాల పట్ల మీ అభిప్రాయం తెలపండి.

# నమూనా కృత్యాలు (Specimen Activities)

## పద్యభాగం

## 1. భాగవత పద్యకుసుమాలు

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన సరియైన పదాలతో పూరించండి: (2)

(పరహితము, పరహితునకు, ప్రాప్తంబగు, గరళమనియు, పంచకమునకు)

(1) ________________ నెదురు లేదు పర్వేందు ముఖీ.

(2) మ్రింగెడిదియు ________________ మేలని ప్రజకున్.

(3) ________________ సేయునెవ్వడు పరమహితుండగును.

(4) ________________ లేశమైన బదివేలనుచుం.

పద్యాలు : పుట సంఖ్య 2లో 4, 5, 6 పద్యాలు

(ఇ) కింది ఖాళీలకు సరైన సమాధానం గుర్తించి రాయండి: (2)

(1) మ్రింగెడివాడు ________________

(అ) ప్రభువు (ఆ) విభుడు

(ఇ) దేవుడు (ఈ) రాజు

(2) పరహితమె ________________

(అ) పరమధర్మము (ఆ) పరమ పవిత్రము

(ఇ) పరోపకారము (ఈ) పరమోత్తమము

(3) మంగళసూత్రం మది నమ్మినది ________________

(అ) కనకదుర్గ (ఆ) సరస్వతి

(ఇ) సర్వమంగళ (ఈ) లక్ష్మీదేవి

(4) సప్తద్వీపములనయిన చక్కబడని వాడు ________________

(అ) పరహితము చేయువాడు (ఆ) అందరిగురించి ఆలోచించువాడు

(ఇ) తన గురించి ఆలోచించే వాడు (ఈ) తృప్తిచెందనివాడు

(ఉ) కింది పదాలకు వ్యతిరేకార్థకములను రాయండి: (2)

(1) హితము x [ ] (2) నమ్మకము x [ ]

(ఋ) స్వీయవ్యక్తీకరణ : (2)

'తనకున్నది లేశమైనా తృప్తిగా జీవించాలి' – అన్న కవి భావనపై మీ అభిప్రాయం తెల్పండి.

## 2. ద్రౌపది నివేదన

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) సంధి మీకైన తెలుంగునన్ వలచి నట్టుల చేయుడు.

(2) మాటలు చిత్తమునందు నిల్పకేగొఱులు ప్రేలెదన్.

(3) నీవును రాజు దమ్ములుంగాను చిత్తంబు సూచి

(4) పోదురో కానల నుండ అచ్యుతా.

పద్యాలు : పుటసంఖ్య 7లో 1, 2, 3 పద్యాలు

(ఇ) కింది ఖాళీలను కుండలీకరణంలో ఇచ్చిన సరైన పదాలతో పూరించండి: (2)

(చిత్తము, మనసు, దురభిమానము, పోటు, వివేకము)

(1) వీఱిడియైన మానిసికి వెండి ________________ గల్గనేర్చునే.

(2) ఓట మొకింత యేనియు సుయోధను ________________ నందు లేదు.

(3) పాండవుల్ ________________ కిచ్చగింతురొకొ.

(4) నీ మాటల బోవునే ________________ యెక్కుడు పూనుగాక

(ఉ) కింది పదాలలో ప్రకృతికి–వికృతి, వికృతికి–ప్రకృతిని రాయండి: (2)

(1) కార్యము = ________________  (2) మానిసి = ________________

(ఋ) స్వీయవ్యక్తీకరణ: (2)

సంధిపట్ల ద్రౌపదికున్న అభిప్రాయం నీ సొంతమాటల్లో వ్యక్తంచేయి.

## 3. బుద్ధిబలం

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించి రాయండి: (2)

(1) ఇదియేల? యేలిక ________________ బోయెడి నన్నుబోవని.

(2) ఓరి! ముందట ________________ వాడున్నదెసకు వడిజను.

(3) ________________ కూపజలాంతరమున గాంచి, వేఱొక సింహంబుగా దలంచె.

(4) నేనుపాయంబున నీవిధ మొఱగించుటకై ________________ యున్న యెడకు బాఱు తెంచితిని.

పద్యాలు : 12లో 5 నుంచి 8 పద్యాలు

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) సూర్యుని యుదయంబువేళనను నొక్క మృగేంద్రుడువచ్చి యడ్డగించె.

(2) కన్నుగానక మౌర్ఖ్యంబు కతన నుటికి యపుడె మృతిబొందె సద్బుద్ధి యగుటజేసి.

(3) మృగేంద్రంబు శశకంబు వెంటజని.

(4) కినియక చిత్తగింపు యొకమేలును నాదెసలేదు.

(ఉ) కింది పదాలను మీ సొంతవాక్యాలలో ఉపయోగించి రాయండి: (2)

(1) ఉపాయం = ______________________________

(2) సమ్ముఖం = ______________________________

(ఋ) స్వీయస్పందన : (2)

కోపంవల్ల కలుగు అనర్థాలు రాయండి.

## 4. మహాకవి

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) జతపరచండి: (2)

| 'క' వర్గము | | 'చ' వర్గము |
|---|---|---|
| (1) ఇత్తునాయని తెలుగుదల్లికి | (__________) | (అ) ఎవ్వరాపుదురో |
| (2) పాటుపడెడి పరభృతంబును | (__________) | (ఆ) చూడకుండిరిగా |
| (3) సందెకెంపులు సాగిపోయెను | (__________) | (ఇ) ఇచ్చినాడే భక్తితో |
| (4) సంజమబ్బుల పైనికెంపులు | (__________) | (ఈ) వెదుకుచున్నారా. |

పద్యాలు : పుటసంఖ్య 16లో 1 నుండి 4 పద్యాలు

(ఇ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి: (2)

(1) మావి కొమ్మల గమ్మి చివురులు పాటపాడెడి ________________

(అ) శుకం (ఆ) పరభృతం

(ఇ) పికం (ఈ) శీకరం

(2) సాగిపోయినవి ________________

(అ) నంజమబ్బులు (ఆ) ఛండతేజము

(ఇ) నవవసంతము (ఈ) సందెకెంపులు

(3) పొడుపు మలపయి ________________

(అ) చిత్రమాలిక (ఆ) చిత్రలహరి

(ఇ) ఆనందగీతక (ఈ) రంగవల్లిక

(4) గుచ్చినాడే మేలిసరముల ________________

(అ) మంచిముత్యాలు (ఆ) జాతిముత్యాలు

(ఇ) ఇంపైనకెంపులు (ఈ) పచ్చని పచ్చలు

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) సరము = ☐ (2) మావి = ☐

(ఋ) స్వీయస్పందన : (2)

ప్రకృతికాంతులకు, గురజాడ కవితలకు కవిచెప్పిన పోలికలో మీరు పొందిన రసాస్వాదన తెలపండి.

## 5. కాలుష్యపు కోఱలలో...

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి: (2)

(1) మోటారు వాహనంబుల ________________ చేయుచు జీవితంబులన్.

(2) నాటికి నాటి కాయువును ________________ చేయుచునుంటి మానవా!

(3) పంచభూతాత్మకంబునైన ________________ పర్యావరణమయ్యె దారుణమగ.

(4) భీతిలు భూమాతకు ________________ తేవలెనయ్యా!

పద్యాలు : పుటసంఖ్య 21లో 6, 7, 8 పద్యాలు.

(ఇ) కింది వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయండి: (2)

(1) నానాటికి జీవితకాలాన్ని తగ్గించుకుంటున్నావు. ( )

(2) మోటారు వాహనాల కాలుష్యం వలన మనిషి ఆయువు పెరుగుతుంది. ( )

(3) భూమాత కాలుష్యం అనె విషసర్పం కోఱలలో పడి నలిగిపోతున్నది. ( )

(4) పర్యావరణాన్ని మనం సంరక్షించ నవసరం లేదు. ( )

(ఉ) కింది పదాలకు సమానార్థకములను రాయండి: (2)

(1) కలక = ______ (2) కాలుడు = ______

(ఋ) స్వీయస్పందన: (2)

''మానవుడు స్వార్థజీవి'' – మీస్పందన రాయండి.

## 6. శివాజీ సౌశీల్యం

Q.2 కింది పద్యములను చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి: (2)

(1) మున్నెఱుంగమె ______ సంతానమోజననీ!

(2) హైందవభూమి నీపగిది ______ సాగునె.

(3) పుట్టినిల్లు ______ పెంచు పుణ్యసతులు గలరు.

(4) నిజసంపదల్ దొఱగి ______ పోరె? విత్తనమే నిల్చునే.

పద్యాలు : పుటసంఖ్య 25లో 6, 7 పద్యాలు

(ఇ) కింది వాటిని జతపరచండి: (2)

| 'క' వర్గము | జవాబులు | 'చ' వర్గము |
|---|---|---|
| (1) హరిహరులను పసిబిడ్డలుగా జేసినది | | (అ) సుమతి |
| (2) పతిప్రాణం దక్కించుకున్నది | | (ఆ) అనసూయ |
| (3) అగ్ని పరీక్షకు గురియైనది | | (ఇ) సావిత్రి |
| (4) సూర్యోదయమును అరికట్టినది | | (ఈ) సీత |

(ఉ) కింది పదాలను మీ సొంత వాక్యములలో ఉపయోగించి రాయండి: (2)

(1) విహరించు = ______

(2) అరికట్టుట = ______

(ఋ) స్వీయస్పందన : (2)

'స్త్రీలు భారతావని భాగ్యకల్పలతలు' – ఔచిత్యమును రాయండి.

## ఉపవాచకం

## 1. సావిత్రీబాయీ బాల్యం

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది అల్లికను పూర్తి చేయండి:




గద్యము : పుట సంఖ్య 93లో 2, 3 పేరాలు

(ఇ) స్వీయస్పందన: (2)

''సావిత్రీబాయీని చూసి అందరూ మురిసిపోయేవారు'' – వివరించండి.

## 2. వివాహం – దాంపత్యజీవితం

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయండి: (2)

(1) అందరికి చదువును అందించే దిశలో వారు ముందుండేవారు.

(2) సావిత్రీబాయీ, జ్యోతిరావుపులే వివాహం అందరికీ అపూర్వమైన అనుభూతిని మిగిల్చింది.

(3) విందు సమయంలో పేద–గొప్ప తేడాలకు తావివ్వలేదు.

(4) జ్యోతిభాపులే, సావిత్రీబాయీ మంచి మిత్రులుగా పెరిగారు.

గద్యము : పుట సంఖ్య 95లో 3, 4 పేరాలు అనగా ''పూణె ప్రజలూ నుంచి ..... మొదలు పెట్టారు'' వరకు

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

''జ్యోతిబా, సావిత్రీబాయీల కలయిక యుగపరివర్తనానికి నాంది'' సమర్థించండి.

## 3. విద్యారంభం – పాఠశాల ప్రవేశం

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి: (2)

(అ) కింది అల్లికను పూర్తి చేయండి:




గద్యము : పుటసంఖ్య 97లో 1, 2 పేరాలు అనగా "స్త్రీలకు చదువుతప్పనిసరి..... నుంచి దైనందిన కార్యక్రమంగా మారింది" వరకు.

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

"స్త్రీవిద్య అనవసరం" – అన్న భావనపై మా అభిప్రాయాన్ని వ్యక్తం చేయండి.

## 4. సమాజసేవ – ఎదుర్కొన్న కష్టాలు

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి: (2)

(1) పురుషులే కాదు, స్త్రీలు కూడా ________________ చర్యలను గర్హించేవారు.

(2) అమ్మాయిలకు చదువునేర్పడం ________________ గగ్గోలు పెట్టారు.

(3) లక్ష్యం కోసం ________________ పనిచేస్తున్నటువంటి స్త్రీ.

(4) సావిత్రీబాయి ________________ జీవిత చరిత్ర చదవడం జరిగింది.

గద్యము : పుటసంఖ్య 99లో 1వ పేరా "సమాజంలోని వివక్షతలను ..... నుండి 3వ పేరా 7వ లైను శాసించాడు" – వరకు.

(ఇ) స్వీయస్పందన: (2)

స్త్రీ విద్యపట్ల గోవిందరావు భావనని మీ సొంతమాటల్లో రాయండి.

## 5. జ్ఞాన జ్యోతి

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి:

(అ) కింది వాటిని జతపరచి రాయండి: (2)

| 'క' వర్గము | జవాబులు | 'చ' వర్గము |
|---|---|---|
| (1) దేశంలోని స్త్రీలు | | (అ) భావనాపటిమకు, ధైర్యానికి నిదర్శనాలు. |
| (2) ఆమెలోతైన ఆలోచనలు | | (ఆ) ఆమెకెప్పుడూ రుణపడి ఉంటారు. |
| (3) మహాత్మాఫులే వెలిగించిన | | (ఇ) ఆలోచనా పరురాలైన స్త్రీ |
| (4) సావిత్రీబాయి | | (ఈ) జ్ఞానజ్యోతి సావిత్రీబాయి ఫులే |

గద్యము : పుట సంఖ్య 102లో మొదటి పేరా.

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

సావిత్రీబాయి సేవారంగంలో సాధించిన ప్రగతిని తెల్పండి.

## 6. సేవాభావం

Q.3 కింది గద్యమును చదివి సూచనానుసారం రాయండి: (2)

(అ) కింది అల్లికను పూర్తి చేయండి:




గద్యము : పుటసంఖ్య 103లో 1, 2 పేరాలు

(ఇ) స్వీయవ్యక్తీకరణ: (2)

'సత్యశోధక సమాజ్‌స్థాపన' కారణాలు మీ సొంత మాటల్లో వివరించండి.

## మాదిరి వ్యాకరణము

Q.4(అ) కింది వాక్యములను సామాన్య/సంయుక్త వాక్యములుగా గుర్తించి రాయండి: (2)

(1) చిన్న చిన్న మొక్కల్లోనూ, మహారణ్యాలలోనూ నీవు ఉన్నావు. సంయుక్త వాక్యము

(2) మనం పళ్ళచెట్లు పెంచుకోగలం. సామాన్య వాక్యము

(3) మర్రి చెట్టు కొమ్మల్లో కాకి గూడు కట్టుకొనివుంది. ______

(4) పగటివేషాలు ప్రజల ఆశయాలకు, ఆశలకు దర్పణంగా ప్రచారం పొందాయి. ______

(5) వానమబ్బు ముఖం ముడుచుకొంది ______

(6) ఇప్పుడన్ని విధముల రాక్షస వినాశకాలము ప్రాప్తించినది. ______

(7) జంగం కథలను ఎక్కువగా జంగాలే చెప్పేవారు. కాబట్టి వాటికి ఆపేరు వచ్చింది. ______

(8) నిన్ను త్వరగారమ్మనీ, వర్షంగా కురవమనీ జనం పాటలు పాడుతున్నారు. ______

(9) ప్రతికళకూ ఒక చరిత్ర, ఒక ప్రత్యేకత ఉంది. ______

(10) మర్రి చెట్టు నీడనూ, గాలినీ అలవాటు పడినవాళ్ళు యింట్లో ఒక్క క్షణం వుండేవారు కాదు. ______

(11) పాలు కాయడంలో, గుగ్గిళ్ళు వుడక బెట్టడంలో అయివోర్లు, పిల్లకాయలు శానాతంటాలు పడేవోళ్ళు. ______

(12) నీవును శత్రుపక్షమునే మాటలాడుచున్నావు. ______

(13) దీపావళికి మందుగుండు సామాగ్రి కాలుస్తారు. దీని వలన క్రిమికీటకాలు నశిస్తాయి. ______

(14) మీరు బుద్ధిచేత, స్వభావము చేత, యోగ్యత చేత నాంధ్రులని యనిపించుకొనుడు. ______

(15) అమెరికా సిరిసంపదలుగల దేశం. ______

(16) సాయిబు సింతపండు వన్నె జూసినాడు. ______

(17) రచయిత చిన్నప్పుడు బొగ్గుతో రోడ్డుపైన, గోడలపైన పిచ్చి వ్రాతలు వ్రాసేవాడు. ______

(18) ఈ పచ్చదనానికి, చల్లదనానికి మీరు కరిగిపోతారు. ______

(19) పిల్లలు కొబ్బరిముక్కల కోసం ఎగబడ్తున్నారు. ______

(20) మన ఇళ్ళలో ఏవైనా పండుగలు, శుభకార్యాలు వస్తే గుమ్మాలకి మామిడి తోరణాలు కడ్తాం. ______

## సంధులు

Q.4

(ఇ) కింది పదములను విడదీసి, సంధిపేరు రాయండి: (2)

(1) శిలాక్షరము = ______ ______

(2) పురుషోత్తముడు = ______ ______

(3) వాళ్ళమ్మ = ______ ______

(4) పుట్టుకొస్తాయి = ____________ ____________

(5) విషానిలము = ____________ ____________

(6) మనకవసరం = ____________ ____________

(7) విశేషమని = ____________ ____________

(8) అంతెత్తున = ____________ ____________

(9) కురుస్తాయని = ____________ ____________

(10) మహారణ్యం = ____________ ____________

(11) కార్యోన్ముఖుడు = ____________ ____________

(12) మనిషికొక = ____________ ____________

(13) ఇట్లనియె = ____________ ____________

(14) మందంతా = ____________ ____________

(15) అరుణోదయము = ____________ ____________

(16) జలాంతరము = ____________ ____________

(17) చిచ్చంటించి = ____________ ____________

(18) కప్పినప్పుడు = ____________ ____________

(19) మదోన్మాదము = ____________ ____________

(20) దాన్నట్లా = ____________ ____________

## సమాసములు

Q.4

(ఉ) కింది పదములకు విగ్రహ వాక్యములు రాసి, అవి ఏ సమాసములకు చెందినవో రాయండి: (2)

(1) మూడుమైళ్ళు = ____________ ____________

(2) పెద్దల మాట = ____________ ____________

(3) కొత్త బట్టలు = ____________ ____________

(4) సన్మానసభ = ____________ ____________

(5) భారతభాగవతాలు = ____________ ____________

(6) మధురగానం = ____________ ____________

(7) చెరువుగట్టు = ____________ ____________

(8) పాలుపెరుగు = ____________ ____________

(9) జంతుసమూహం = ____________ ____________

(10) వంట సామగ్రి = ____________ ____________

(11) పసుపుకుంకుమలు = ______________ ______________

(12) నాల్గుమాటలు = ______________ ______________

(13) భరతవంశము = ______________ ______________

(14) శాస్త్ర విజ్ఞానం = ______________ ______________

(15) తల్లిదండ్రులు = ______________ ______________

(16) నీటిచుక్క = ______________ ______________

(17) సప్తద్వీపములు = ______________ ______________

(18) వనచరము = ______________ ______________

(19) కోడికూత = ______________ ______________

(20) చెట్టూ చేమలు = ______________ ______________

## ఛందస్సు

Q.4

(ఋ) కింది పద్యపాదములను గణవిభజన చేసి, యతిస్థానం గుర్తించి, అవి ఏ పద్యపాదములకు చెందినవో రాయండి: (2)

(1) గాసిం పొందిరిగాక వైన్యగయ భూకాంతాదులున్నర్థకా

(2) అంతై సత్యపదోన్నతుండగుచు బ్రహ్మాండాంతసంవర్ధియై

(3) వరమున బుట్టితిన్ భారతవంశము జొచ్చితినందు బాండుభూ

(4) ఏనిటులంటి నావలవదింకను నీవునురాజుదమ్ములుం.

(5) కినియక చిత్తగింపు యొకకీడును నాదెసలేదు నేడునూ

(6) స్వార్థము తోడమానవుడ పబ్బములన్ గడుపంగజూచినీ

(7) తేజోమూర్తి ప్రభాకరాంశువుల యద్దీప్తుల్ ప్రభాదింపకన్

(8) జలమున్ కూడును లేమిచేత బ్రతుకున్ సాగింప యత్నించుకో.

(9) అవమానంబు ఘటింపరా దిదిమదీయాభీష్ట మస్మచ్ఛమూ

(10) చరణద్వంద్వమునాన యంచు వినిపించన్ సుంత శాంతించుచున్

(లేదా)

కింది ఉపజాతి పద్యలక్షణాలు రాయండి: (2)

(1) ఆటవెలది (2) తేటగీతి (3) సీసము

## అలంకారములు

Q.4

(ఎ) కింది వాక్యములు ఏ అలంకారములకు చెందినో గుర్తించి రాయండి: (2)

(1) మేల్మునుంగు దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో నవసౌదామినిబోలు నాయవనకాంత.

జ) ఉపమాలంకారం

(2) ఆమె ముఖం చంద్రబింబం వలెనున్నది. ఉపమాలంకారం

(3) నా పేరు మా ప్రాంతమంతా సంచలనం సృష్టించింది. పాపగడ ప్రాంతంలో తోడేళ్ళలాగ. ఉపమాలంకారం

(4) బాలేందుని చూచిన కలువబాలలా వికసించింది నన్ను చూస్తూనే ఆహ్వానించిన ఆగంతకుడి మోము. ఉపమాలంకారం

(5) పెద్దబానలో వుండే సింతపండు ఆమె కండ్ల కప్పుడు పెద్దనిధి మాదిరిగా కన్పించింది. ఉపమాలంకారం

(6) మద్దిచెట్లను తామర తూండ్లవలె పెళ్ళగించినది. ఉపమాలంకారం

(7) రెండుకొమ్మల మధ్యనుంచి చూస్తే కృష్ణ కావలసిన చుట్టం ఊరినుంచి వస్తున్నట్టుంది. ఉత్ప్రేక్షాలంకారం.

(8) తలంటుపోసుకొని విప్పుకున్న జట్టులా పాయలు పాయలుగా పారుతోంది. ఉపమాలంకారం

(9) ఆమెముఖం చంద్రబింబమా యన్నట్లున్నది. ఉత్ప్రేక్షాలంకారం.

(10) ఈ వెన్నెల పాలవెల్లియా అన్నట్లుంది. ఉత్ప్రేక్షాలంకారం.

(లేదా)

కింది శబ్దాలంకారముల లక్షణాలు రాయండి: (2)

(1) వృత్యను ప్రాసము (2) ఛేకాను ప్రాసము

(3) లాటాను ప్రాసము (4) అంత్యాను ప్రాసము

## లేఖన నైపుణ్యాలు

Q.5 లేఖారచన:

మన మనోభావాలను వ్యక్తం చేయడానికి లేఖలు మంచి సాధనాలు. లేఖలు రెండు రకాలు (1) అనధికారలేఖలు (2) అధికారలేఖలు. అయితే ఏరకమైన లేఖ రాయడానికైనా కొన్ని సూచనలు పాటించాలి.

**అనధికార లేఖలు రాయడానికి పాటించాల్సిన సూచనలు :**

(1) పేజి కుడివైపు పైభాగంలో మీ చిరునామా 4, 5 వరుసలలో రాయాలి. ఆఖరి వరుసలో తేది ఉండాలి.

(2) ఉత్తరం రాస్తున్నవారిని సంబోధించాలి. ఉదా॥ పూజ్యులైన నాన్నగారికి, ప్రియమైన స్నేహితునికి.

(3) మొదటి పరిచ్ఛేదం (పేరా)లో వారిక్షేమసమాచారాలు అడిగి, మన క్షేమసమాచారాలు తెలియజేయాలి.

(4) రెండవ పరిచ్ఛేదంలో అడిగిన అంశంగురించి విషయవివరణ రాయాలి.

(5) చివరి పరిచ్ఛేదంలో ముగింపు రాయాలి.

(6) ఆతర్వాత కుడి చేతివైపు క్రింద లేఖరాసిన వారి పేరు రాయాలి. ఉదా॥ ఇట్లు, మీ కుమారుడు, పేరు ఇలా మూడు వరుసలుగా రాయాలి.

(7) ఎడమ చేతివైపు మీరు ఎవరికి లేఖ రాస్తున్నారో వారి చిరునామా రాయాలి. మొదటి వరుసలో ఎవరికి రాస్తున్నామో వారి పేరు రాయాలి.

**నమూనా లేఖ**

_______________,<br>
_______________,<br>
_______________,<br>
_______________,<br>
తేదీ : __________.

_______________,

________________________________________________________________

________________________________________________________________

________________________________________________________________

________________________________________________________

________________________________________________________________

_______________,<br>
_______________,<br>
_______________.

చిరునామా

_______________,<br>
_______________,<br>
_______________,<br>
_______________.

## అధికార లేఖలు

**అధికార లేఖలు రాయడానికి పాటించాల్సిన సూచనలు:**

(1) కుడివైపు భాగంలో రాసున్న వారి చిరునామా 4, 5 వరుసలలో రాయాలి.

(2) ఎడమలైపు మార్జిన్ ప్రక్కగా ఎవరికి రాస్తున్నామో వారిచిరునామా 3, 4 వరుసల్లో రాయాలి.

(3) సంబోధన. ఉదా॥ ఆర్యా!

(4) విషయం : మీరు రాస్తున్న కృత్యపత్రికలోని విషయంక్లుప్తంగా రాయాలి.

(5) లేఖలో అడిగిన విషయాన్ని వివరంగా రాయాలి.

(6) ఆతర్వాత కుడి చేతివైపు క్రింద లేఖ రాసిన వారిపేరు రాయాలి.

ఉదా: ఇట్లు, తమ విధేయుడు, పేరు ఇలామూడు వరుసలుగా రాయాలి.

### నమూనా లేఖ

________________,
________________,
________________,
________________,
తేది : __________.

________________,
________________,
________________.

ఆర్యా,

విషయం:________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

________________________________________________

ఇట్లు,
తమ విధేయుడు,

________________.

(అ) (1) అనధికార మాదిరి లేఖలు: (5)

అభ్యాసాలు:

(1) ఆట పోటీలలో ప్రథమ బహుమతి వచ్చినదని తెల్పుతూ తండ్రికి లేఖ రాయండి.

(2) వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి పొందిన నీ స్నేహితుని/స్నేహితురాలిని అభినందిస్తూ లేఖ రాయండి.

(3) నీభవిష్యత్తు ప్రణాళికను వివరిస్తూ సోదరి/సోదరునకు లేఖ రాయండి.

(4) నీకు నచ్చిన ప్రదేశం గురించి వివరిస్తూ స్నేహితునికి/స్నేహితురాలికి లేఖ రాయండి.

(5) విహారయాత్ర వెళ్ళడానికి కావలసిన డబ్బు పంపమని కోరుతూ తండ్రికి లేఖ రాయండి.

(6) మీ ప్రాంతంలో చెట్టు నరికి వేస్తున్నారు. చెట్టు ఆవశ్యకత గురించి మీ అక్క గారికి లేఖ రాయండి.

(7) నీవు వెళ్ళివచ్చిన స్కౌటు క్యాంపు గురించి మీ మామయ్యకు లేఖ రాయండి.

అభ్యాసాలు

(1) ఎల్.సి. లేదా బోనఫైడ్ సర్టిఫికెట్ కావాలని కోరుతూ మీ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి/ప్రధానోపాధ్యాయురాలికి లేఖ రాయండి.

(2) మీకు కావలసిన పాఠ్యపుస్తకాలు పంపమని కోరుతూ డిపో మేనేజర్, కృష్ణ బుక్ డిపో, వర్లి, ముంబయి - 400 018 వారికి లేఖ రాయండి.

(3) మీ ఇంట్లో జరిగిన దొంగతనం గురించి పోలీసు అధికారి, బుధవార్‌పేట్, పుణె. (మహారాష్ట్ర) వారికి ఫిర్యాదు (కంప్లైంటు) రాయండి.

(4) మీ సోదరి వివాహానికి వారం రోజులు సెలవు కోరుతు తరగతి ఉపాధ్యాయునికి/ప్రధానోపాధ్యాయులకు లేఖ రాయండి.

(5) బస్సు సదుపాయం కల్పించమని కోరుతూ జనరల్ మేనేజర్, ఆర్.టి.సి. ఆఫీసు, కళ్యాణ్ (మహారాష్ట్ర) వారికి లేఖ రాయండి.

(6) కంప్యూటర్ కోర్సు కావాలని కోరుతూ డైరెక్టర్, కంప్యూటెక్, ఎ2 రెండవ అంతస్తు, సిద్ధివినాయక బిల్డింగ్, దాదర్, ముంబయి వారికి లేఖ రాయండి.

(7) మీ ప్రాంతంలో రోడ్లు సరిగ్గా లేవని/వీధిలైట్ల సౌకర్యం కల్పించమని కోరుతూ మున్సిపల్ అధికారి, ఎఫ్. నార్త్ వార్డు, వడాల, ముంబయి - 31 వారికి లేఖ రాయండి.

## అంశాల ఆధారంగా కథలు

Q.5

(ఇ) మాదిరి అభ్యాసాలు:

(1) కాకికి దాహం ________ కుండలో సగం నీరు ________ ఆలోచన ________ ఒక్కొక్క రాయి ________ కుండలో వేసి ________ నీరుపైకి ________ దాహంతీరుట ________ నీతి.

(2) అడవి ________ ద్రాక్ష చెట్టు ________ నక్క అటువైపుగా ________ ద్రాక్ష పళ్ళుచూసి ________ ఎగిరింది ________ మళ్ళీమళ్ళీ ఎగురుట ________ అందలేక పోవుట ________ పులుపు ________ వెనుదిరుగుట ________ నీతి.

(3) నక్క, కొంగ స్నేహం ________ నక్క ఇంట్లో విందు ________ పళ్ళెంలో పాయసం ________ కొంగ తినలేక పోవడం ________ కొంగ ఇంట్లో విందు ________ కూజాలో పులుసు ________ నక్క తాగలేక పోవడం ________ నీతి.

(4) అడవిలో సింహం ________ ఎలుక ________ పొరపాటున ________ సింహం మీదికి ________ సింహం ________ పట్టుకుంది ________ ఎలుక విడువమని ________ అవసరమైతే సాయం ________ సింహం విడిచి పెట్టి ________ కొన్నాళ్ళకు ________ సింహం ________ వేటగానివల ________ ఎలుక వలతాళ్ళు కొరికి ________ నీతి.

(5) కుందేలు ________ తాబేలు ________ పరుగుపందెం ________ కుందేలు ________ దారిలో నిద్ర ________ తాబేలు నెమ్మదిగా ________ గమ్యస్థానం ________ పందెం గెలుపు ________ నీతి.

అంశాల ఆధరంగా కథ (నమూనా): (5)

టోపీల వర్తకుడు ________ తలపైటోపి ________ అడవిలో ప్రయాణం ________ చెట్టు మీద కోతులు ________ వర్తకుడు నిద్ర ________ సంచిలో టోపీలు ________ తీసుకోవడం ________ వర్తకుడు ________ నిద్ర లేచుట ________ కోతుల చేతుల్లో టోపీలు ________ ఆలోచించుట ________ తన తలపై టోపి ________ నేలమీద విసిరి వేయుట ________ అన్ని కోతులు ________ టోపీలు విసిరి వేయుట ________ వర్తకుడు ________ ఏరుకొని ________ తిరుగు ప్రయాణం.

ఒక టోపీల వర్తకుడు టోపీలను అమ్మడానికి బయలు దేరాడు. దారిలో ఒక అడవిగుండా ప్రయాణం చేయవలసి వచ్చింది. నడచినడచి అలసిపోయి నిద్రపోయాడు. ఆ చెట్టు మీద కొన్ని కోతులు ఉన్నాయి. అవి అతని సంచిలో వున్న టోపీలను తీసుకున్నాయి. వర్తకుడు నిద్రలేచి చూసాడు. ఆ కోతుల చేతుల్లో టోపీలు చూసి వాటిని ఎలా తీసుకోవాలి అని ఆలోచించాడు. అతనికి ఒక ఉపాయం తోచింది. తన తలపై వున్న టోపీని తీసి కింద పడేశాడు. ఆకోతులు కూడా తమ చేతిలో వున్న టోపీలను విసిరి వేసాయి. అతను ఆటోపీలను ఏరుకొని తిరిగి తన ఊరికి బయలుదేరాడు.

నీతి : ఉపాయం ఉంటే ఊళ్ళేలవచ్చు.

Q.5

(ఉ) మాదిరి నివేదికలు (Report writing):

అభ్యాసాలు

(1) మీ పాఠశాలలో జరిపుకున్న 'సైన్సు ఎగ్జిబిషన్' గురించి నివేదిక రాయండి.

(2) మీ పాఠశాలలో జరిగిన 'మాతృభాషాదినోత్సవం' గురించి నివేదిక రాయండి.

(3) మీ ప్రాంతంలో జరిగిన 'జాతర' గురించి నివేదిక రాయండి.

(4) మీ పాఠశాలలో జరుపుకున్న స్వాతంత్ర్య దినోత్సవం/గణతంత్ర్య దినోత్సవం గురించి నివేదిక రాయండి.

(5) మీ ప్రాంతంలో జరుపుకున్న 'దహీహండీ ఉత్సవం' గురించి నివేదిక రాయండి.

మాదిరి నేవేదిక :

మీ పాఠశాలలో జరుపుకున్న 'బాలల దినోత్సవం' గురించి దిగువనిచ్చిన అంశాల ఆధారంగా నివేదిక రాయండి. (5)



నెహ్రూగారి పలుకులను స్మరిస్తూ ఈ సంవత్సరం నవంబరు 14వ తేదీన ఉదయం 8 గం॥లకు పాఠశాలలో 'బాలల దినోత్సవం' జరుపబడింది. ఆ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించారు. రకరకాల కార్యక్రమాలు కూడా పాఠశాలలో జరిగాయి. వివిధ తరగతుల వారికి రంగురంగుల కాగితాలతో కాగితపు గులాబీపూలు తయారుచేయు పోటీ నిర్వహించబడింది. ప్రతి తరగతి నుండి తయారైన వాటిలో ఉత్తమమైనది తరగతి ఉపాధ్యాయురాలికి ఇచ్చారు. ప్రతి తరగతిలోను విద్యార్థులు తయారుచేసిన బొమ్మలు, గీసిన చిత్రాలతో ప్రదర్శన ఏర్పాటు చేసారు. సుమారుగా 11 గం॥లకు అందరము వేదిక దగ్గర సమావేశమయ్యాము. పోటీలలో, వివిధ రంగాలలో ప్రతిభకనబరచిన విద్యార్థులందరికీ బహుమతి ప్రధానం జరిగింది. బాలల ధైర్యసాహసాలను తెలిపే ఒక నాటిక ప్రదర్శింపబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేయర్ రజాక్‌గారు. ''నేటిబాలలే రేపటి పౌరులు'' అన్న అంశంతో ఔత్సాహిక ఉపన్యాసము నిచ్చారు. వందన సమర్పణతో సభముగిసింది.

## మాదిరి సామెతలు

Q.6

(అ) అభ్యాసాలు:

(1) కూర్చుని తింటే కొండలయినా కరుగుతాయి.

(2) దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోమన్నట్లు.

(3) నవ్వు నాలుగు విధాల చేటు.

(4) దూరపు కొండలు నునుపు.

(5) ఐకమత్యమే మహాబలం.

నమూనా సామెత:

''కృషితోనాస్తి దుర్భిక్షం'' (కష్టేఫలి) (5)

కష్టపడి పని చేసినట్లైన ఫలితాన్ని తప్పకుండా సాధింపగలుగుదుము అన్న సత్యాన్ని ఈ సామెత తెలియజేస్తుంది. ఒక రైతుకు నలుగురు కుమారులు. వారు పొలం పనులు చేయక సోమరులుగావుంటూ ధనాన్ని వ్యర్థం చేస్తూవుండడం రైతు గమనించెను. రైతు ఒకనాడు నలుగురు కుమారులను పిలిచి మన పొలంలో పూర్వులు లంకె బిందెలను దాచివుంచారని, అవి ఎచట దాచినది తెలియుట లేదని పలికెను. కుమారులందరు కలిసి పొలము దున్నిరి. తండ్రి వారితో ఈ పొలమందు విత్తనములు చల్లి సాగుచేయమని పలికెను. పొలమును అట్లే వదలివేయుట ఎందుకని వారు పొలమును సాగుచేసిరి. ఆ సంవత్సరము అత్యధిక దిగుబడివచ్చెను. కుమారులను చూచి తండ్రి మన పొలమందు బంగారము పండినదని పలికెను. దీనిని బట్టి కష్టపడినచో శ్రమకు తగ్గ ఫలితము లభిస్తుందని చెప్పవచ్చును.

## అపరిచిత గద్యము – నమూనా

Q.6

(ఇ) కింది గద్యాన్ని చదివి, ఐదు ప్రశ్నలను తయారుచేయండి : (5)

స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ. ఆయన సతీమణి కమలానెహ్రూ. ఆదంపతుల ఏకైక సంతానం ఇందిరా ప్రియదర్శిని. క్రీ.శ. 1917వ సంవత్సరం నవంబరు 19వ తేదీన అలహాబాదులో ఈమె జన్మించారు. ఇందిరా తాతగారు మోతిలాల్ నెహ్రూ. వీరిది దేశభక్తి గల కుటుంబము.

ఇందిర బాల్యం అలహాబాదులోని ఆనంద్‌భవన్ నందు గడిచింది. ఆనంద్ భవన్ ప్రముఖ కాంగ్రెస్ రాజకీయ నాయకులకు కేంద్ర కార్యాలయంగా ఉండేది. అనేక సభలు, సమావేశాలు జాతీయోద్యమాలకి నిలయంగా వుండేది. ఇందిర వీటన్నిటిని చిన్నతనం నుండే గమనిస్తూ వుండేది. అందుకే జాతీయోద్యమబీజాలు ఆమెలో బాల్యమందే నాటబడ్డాయి.

ఇందిర తన పన్నెండవ ఏటనే ''వానరసేన'' పేరుతో ఒక బాలదళమును ఏర్పరిచారు. ఈ సేనలో దాదాపు ఆరు వేలమంది బాలబాలికలు వుండేవారు. వీరంతా త్రివర్ణపతాకాలు చేత పట్టుకొని ''భారత్‌మాతాకీ జై'' అంటూ వీధుల వెంట తిరిగే వారట. అంతేకాక 1930లో జరిగిన సహాయనిరాకరణోద్యమంలో ''బాల చరఖా సంఘాన్ని'' కూడా ఇందిర నిర్వహించారు.

ప్రశ్నలు :

(1) ఇందిర ఎప్పుడు, ఎక్కడ జన్మించారు?

(2) ఇందిర బాల్యం ఎచ్చట గడిచింది?

(3) ఇందిర నిర్వహించిన సంఘమేది?

(4) వానరసేనలో ఎంతమంది బాలబాలికలు వుండేవారు?

(5) ఇందిర తల్లిదండ్రులెవరు?

Q.6

(ఇ) కింది గద్యభాగమును చదివి, ఐదు ప్రశ్నలను తయారుచేయండి: (5)

ఒక చెఱువులో దీర్ఘబుద్ధి, తీక్ష్ణబుద్ధి, మందబుద్ధి అను మూడు చేపలు వుండేవి. దీర్ఘబుద్ధి దురాలోచన కలది. తీక్ష్ణబుద్ధి సమయస్ఫూర్తి కలది. అవసరం వచ్చినపుడు దానికి తగిన ఉపాయం ఆలోచించేది. మందబుద్ధి మాత్రం ప్రతిపని తర్వాత చూద్దాంలే అని సోమరిగా కాలం గడిపేది.

ఒకసారి ఎండాకాలం రావటంతో సూర్యుని వేడికి చెఱువులో నీరంతా ఇంకి పోతున్నది. అదిగమనించి దీర్ఘబుద్ధి మిగతా చేపలతో ఈ చెఱువులోని నీరు ఇంకి పోతున్నది. పూర్తిగా ఎండిపోతే జాలరుల చేతికి చిక్కి చావవలసి వస్తుంది. ఇప్పుడే ఈ చెఱువును వదిలి మరో పెద్దమడుగు చేరటం మంచిది అన్నది. ఆమాటలు విన్న తీక్ష్ణబుద్ధి ''చెఱువు ఎండినపుడు చూద్దాంలే'' అన్నది. మందబుద్ధి ఏమి మాట్లాడకుండా ఊరుకుంది. దీర్ఘబుద్ధి మాత్రం ఆ చెఱువును వదలి వేరే మడుగుకు చేరుకుంది.

కొంతకాలానికి చెఱువులోని నీరు ఎండిపోయింది. జాలరులు వచ్చి చేపలకోసం చెఱువులోకి వలలు విసరుతున్నారు. తీక్ష్ణబుద్ధి అపాయాన్ని గ్రహించి బురదలో దూరి ప్రాణం కాపాడుకుంది. మందబుద్ధి మాత్రం భయంతో ఎగురుతూ జాలరుల చేతికి చిక్కి మరణించింది.

ప్రశ్నలు:

(1) ______

(2) ______

(3) ______

(4) ______

(5) ______

## అంశాల ఆధారంగా వ్యాసము

Q.6

(ఉ) కింద నీయబడిన అంశాల ఆధారంగా వ్యాసం రాయండి: (100–120 పదముల వరకు) (5)




(2)




(3)




(4)



(5)




(6)




## సంక్షిప్తము (**Precis writing**)

Q.6

(బు) కింది గద్యమును చదివి, దాని సారాంశమును మూడవ వంతునకు కుదించి రాయండి: (నమూనా) (5)

విభిన్న భాషా మత సంప్రదాయాలతో ఉపఖండంగా పేరొందింది ఈ భారతమాత. ఆమె పవిత్ర దేహంలో కర్ణాటక రాష్ట్రం ఒక భాగం. ఆ భాగంలో 'కూర్గు' ప్రాంతం కూడ పేరెన్నికగన్నదే. అందు 'విరాజ్ పేట' గ్రామం అశ్విని జన్మస్థానమై దేశమంతట, అదే విధంగా క్రీడా ప్రపంచమంతట గుర్తింపు పొందింది. ఈమె క్రీ.శ.ది. 21-10-1967న పార్వతి, అప్పచానాచప్ప దంపతులకు కుమార్తెగా, పుష్పకు చెల్లెలుగా జన్మించింది. తన ముద్దుముద్దు మాటలతోను, బుడిబుడి నడకలతోను అందరిని అలరిస్తు చిలిపిగా, చలాకీగా నవ్వుతు నవ్విస్తు 'ఆనందరాజ్ఞి'గా వెలిగిపోయింది. తండ్రి ఉద్యోగరీత్యా కన్నడ భాషా సంస్కృతులకు దూరంగా కలకత్తా నగరంలోని 'బిర్లా రేయాన్స్‌లో పనిచేస్తున్నాడు. ఎదుగుతున్న పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తల్లి పార్వతి బెంగుళూరులో ఉంటున్నది. వారికి విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యతలను తన భుజస్కంధాలపై వేసికొన్నది.

శుక్లపక్ష చంద్రునిలా దినదినాభివృద్ధి చెందుతున్న అశ్విని తన ఎనిమిదవ ఏటనుండే స్కూల్ పోటీల్లో పాల్గొన్నది. వందమీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్ రెండు ఆమె కిష్టమైనవే. క్రమేపి లాంగ్‌జంప్‌కు స్వస్తి చెప్పి, పరుగు మీదనే తన దృష్టి కేంద్రీకరించింది. లేడిలా చెంగు చెంగున పరుగెత్తుతు స్కూలు ఆటల పోటీల్లో మొదటి బహుమతి నెప్పుడూ ఆమె గెల్చుకుంటున్నది.

బెంగుళూరులో ఆమె ఇంటి కెదురుగానే 'కంఠీరవా స్టేడియం' ఉంది. అక్కడే ఆమె బాల్యదశనుండే గాలిని చీల్చుకుపోతు పరుగెత్తడంలో మెలకువలు నేర్చుకున్నది.

**సంక్షిప్తీకరణము :**

కర్ణాటక రాష్ట్రంలోని విరాజ్‌పేట గ్రామంలో పార్వతి, అప్పనాచప్పలకు కుమార్తెగా జన్మించిన అశ్విని క్రీడా ప్రపంచమంతటా, గుర్తింపుపొందింది. తండ్రి ఉద్యోగరీత్యా కలకత్తా నగరంలో ఉన్నప్పటికి, తల్లి సంరక్షణలో పెరిగి, తన ఎనిమిదవ ఏటనుండే స్కూల్ ఆట పోటీల్లో పాల్గొని ఎప్పుడు పరుగుపందెంలో ప్రథమ బహుమతి గెల్చుకునేది. ఆమె బెంగళూరులోని 'కంఠీరవా స్టేడియంలో' పరుగెత్తడంలో మెలకువలు నేర్చుకున్నది.

Q.7

(బి) కింది గద్యభాగమును చదివి, దాని సారాంశమును మూడవవంతునకు కుదించి రాయండి: (5)

రఘువంశ సంజాతుడైన శ్రీరామచంద్రుడు పితృవాక్య పరిపాలనకై పదునాలుగేండ్లు వనములో నివసించి అనేకమంది దుష్టరాక్షసులను సంహరించి తాపసులకు శాంతి యుతమైన జీవిత మొసంగెను. వానరసేనా సమేతుడై రాక్షసరాజును పరిమార్చి లంకారాజ్యమునకు విభీషణుని రాజుగా చేసెను. సీతాలక్ష్మణ సహితుడై అయోధ్యానగరమున ప్రవేశించి, ప్రజా రంజకముగా రాజ్యమేలసాగెను.

ఒక నిండుపున్నమినాటి పండు వెన్నెలలో శ్రీరామచంద్రుడు బంధుమిత్రపరిజన సమేతుడై కొలువు తీరియున్న సమయమున లక్ష్మణ దేవరకు ఫక్కున నవ్వు వచ్చెను. పలువురు పెద్దలు కూడిన ఆరాముని పదసన్నిధిలో లక్ష్మణుని నిర్హేతుకమయిన నవ్వు సభ్యులకంద ఱకును ఎన్నియోవిధముల అపోహలకు అవకాశమిచ్చినది. 'ఆలక్ష్మణస్వామి నన్నే చూచి నవ్వినాడేమో' అని ఎవరికి వారు తమతమ మానసములను కలతపరచుకొనిరి.

సంక్షిప్తము:–

|  |
|---|
|  |

Q.6.(ఎ)ఉపన్యాసాలు (Speeches):

అభ్యాసాలు:

(1) 'బాలల దినోత్సవం' సందర్భంగా 'నేటిబాలలే రేపటి పౌరులు' అన్న విషయాన్ని ప్రసంగించండి.

(2) 'పర్యావరణ దినోత్సవం' పురస్కరించుకొని 'పులులను సంరక్షించండి' అనే నినాదంను సమర్థిస్తూ ఉపన్యసించండి.

(3) 'నిరుద్యోగం' – అనేసాంఘిక విషయాన్ని గురించి ప్రసంగించండి.

(4) ఏదేని ఒక పర్యాటక ప్రదేశం (ఎలిఫెంటా గుహలు)లో నీవు మార్గదర్శి (గైడ్) అయితే యాత్రికులకు (టూరిస్టులకు) ఇచ్చే సూచనలు: ''నమస్కారం అని.... నీ పేరుతో'' ప్రారంభించండి.

(5) ''మహాత్మాగాంధీని ఈ రోజు కలిస్తే'' – అన్న విషయంపై ఉపన్యసించండి.

మాదిరి ఉపన్యాసం: (100–120 పదముల వరకు) (5)

## ''పదవతరగతి వీడ్కోలు సభలో ప్రసంగించండి''

ప్రియమైన స్నేహితులారా!

కొన్ని రోజుల తర్వాత ఈ పాఠశాలను వదిలి మీరు వెళ్ళిపోతారు. కొన్ని సంవత్సరాలుగా మీరు ఇక్కడ నేర్చుకున్న విలువలు, సంపాదించిన జ్ఞానం ఆతర్వాత కూడా మీకు జీవితంలో ఎంతో ఉపయోగపడతాయి. అయితే ఎన్ని ఇబ్బందులు వచ్చినా నీతి, నిజాయితీ మొదలగు గుణగణాలను కలిగి మంచి వ్యక్తులుగా సమాజంలో పేరు తెచ్చుకోండి.

ఈ రోజు పాఠశాలను వదలి వెళ్ళుచున్న దుఃఖం మీకు కలుగుతూ వుండవచ్చు. మీరు భౌతికంగా ఈ పరిసరాలకు దూరంగా వెళుతున్నారు. కాని మీ హృదయంలో స్కూలుకు, ఉపాధ్యాయులకు ఒక స్థానం, అది కూడా ప్రత్యేకమైన స్థానం ఏర్పడి వుంటుంది. కాబట్టి మీరు మానసికంగా మా అందరికీ దగ్గరగానే వుంటారు.

జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైన ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం అన్నివేళలా మీకు ఉపయోగపడుతుంది. పాఠశాలను వదలి వెళుతున్నందుకు విచారించక ఇటువంటి పాఠశాలలో మీ విద్యాభ్యాసం జరిగినందుకు గర్వించండి.

రాబోయే బోర్డుపరీక్షల్లో బాగా చదివి, రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాల పేరు నిలబెట్టండి. కేవలం రాబోయే పరీక్షలకే కాక జీవితంలో మీరు వేయబోయే ప్రతి అడుగు, చేయబోయే ప్రతిపని శుభప్రదంకావాలని కోరుకుంటున్నాము.

# Blueprint Format: TELUGU Std. X (First Language) (08)

| Q. No. | Comprehension (10) | | | Knowledge (10) | | | Skills (30) | | | Application (30) | | | Total (80) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA |
| 1. (A) (అ) | – | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – |
| (ఇ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఉ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| (B) (అ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | – | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – |
| (ఉ) | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| (C) (అ) | – | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – |
| (ఇ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 |
| 2. (A) (అ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఉ) | – | – | – | – | | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |
| (B) (అ) | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఇ) | 02 | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – |
| (ఉ) | – | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – |
| (ఋ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |

| Q. No. | | Comprehension (10) | | | Knowledge (10) | | | Skills (30) | | | Application (30) | | | Total (80) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA | VSA | SA | LA |
| 3. | (అ) | – | – | – | – | 02 | – | – | – | – | – | – | – | – | 02 | – |
| | (ఇ) | – | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 |
| 4. | (అ) | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| | (ఇ) | – | – | – | – | – | – | 02 | – | – | – | – | – | 02 | – | – |
| | (ఉ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| | (ఋ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| | (ఎ) | – | – | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 02 | – |
| 5. | (అ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 03 | – | – | 05 |
| | (ఇ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| | (ఉ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| 6. | (అ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| | (ఇ) | – | – | – | – | – | – | – | – | 03 | – | – | 02 | – | – | 05 |
| | (ఉ) | – | – | – | – | – | – | – | – | 02 | – | – | 03 | – | – | 05 |
| Total | | 06 | 04 | – | 06 | 04 | – | 06 | 02 | 22 | 02 | 08 | 20 | 20 | 18 | 42 |

VSA -Very Short Answer; SA - Short Answer; LA - Long Answer

# తెలుగు (ప్రథమ భాష) (08)
# TELUGU (FIRST LANGUAGE) (08)
## 10వ తరగతి (Std. X)
## నమూనా ఉత్తర పత్రిక & మార్కింగ్ స్కీమ్
## (Model Answer sheet & Marking scheme)

**Time : 3 Hours** **Max. Marks : 80**

### విభాగము I : గద్యభాగము

Q.1 (A) (అ) ఇచ్చిన వాక్యములు ఎవరు, ఎవరితో పలికిరో రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) మబ్బు గాలితో అనెను

(2) గాలి మబ్బుతో అనెను

(3) మబ్బు గాలితో అనెను

(4) గాలి మబ్బుతో అనెను.

(ఇ) వాక్యాల తప్పొప్పులు గుర్తించి రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) ఒప్పు (2) తప్పు (3) తప్పు (4) ఒప్పు

(ఉ) గీత గీయబడిన పదములు ఏ భాషాభాగములకు చెందినవో గుర్తించి రాయవలెను. 2 x 1 = మార్కులు

(1) మనము – సర్వనామము (2) చేరుకుంటాము – క్రియ

(ఋ) మహారణ్యాలు పచ్చగా వందల సంవత్సరాలు నిలిచి వుండటానికి గల కారణాన్ని విద్యార్థి తన సొంతమాటల్లో వ్యక్తీకరించవలెను. 1 x 2 = మార్కులు

(B) (అ) ఖాళీలను సరైన పదాలతో పూరించి రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) కృష్ణమ్మ (2) కప్పు (3) వడికి (4) లంగర్లు

(ఇ) ఇచ్చిన వాక్యాలను వరుస క్రమంలో అమర్చిరాయవలెను: 4 x ½ = 2 మార్కులు

(1) దొడ్లల్లో నడుమెత్తు నీళ్ళువచ్చేశాయి.

(2) మిట్ట మీదికి నీళ్ళెక్కుతున్నాయి!

(3) అందరి గుండెల్లో భయం.

(4) పిల్లలంతా కాగితపు పడవలాట లాడుకుంటున్నారు.

(ఉ) ఇచ్చిన పదాలను సొంత వాక్యములలో ఉపయోగించి రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(ఋ) కృష్ణమ్మ ప్రళయరూపాన్ని 8–10 వాక్యాల్లో విద్యార్థి సొంత మాటల్లో వర్ణించి రాయవలెను. 1 x 2 = మార్కులు

(C) (అ) సరియైన సమాధానం గుర్తించి రాయవలెను: 4 x ½ = 2 మార్కులు

(1) బేడకీ (2) బల్ల (3) భోజనము (4) కష్టపడాలి

(ఇ) రావుగారు రాత్రి పదింటిదాక భోజనానికి రాక పోవటానికి గల కారణాన్ని 8-10 వాక్యాల్లో రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

## విభాగము II : పద్యభాగము

Q.2 (A) పద్యములను చదివి సూచనానుసారం రాయవలెను:-

(అ) వాక్యాల తప్పొప్పులను గుర్తించి రాయవలెను: 4 x ½ = 2 మార్కులు

(1) ఒప్పు (2) తప్పు (3) ఒప్పు (4) ఒప్పు

(ఇ) సరియైన పదాలతో ఖాళీలను పూరించి రాయవలెను. 4 x ½ = 2 మార్కులు

(1) మృగేంద్రుని (2) మృగంబు (3) పులి (4) హర్యక్షము

(ఉ) ఇచ్చిన పదములకు వ్యతిరేకార్థకములను రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) సమ్మతి x అసమ్మతి (2) ముదము x

(ఋ) మృగరాజుతో జంతువులు ఏమి ఒడంబడిక చేసుకున్నవో రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

(B) పద్యములను చదివి సూచనానుసారం రాయవలెను:

(అ) అల్లికను పూర్తిచేయవలెను. 4 x ½ = 2 మార్కులు

రైతన్నలు కొయ్యలుగా మారడానికి కారణాలు:

(i) తినడానికి తిండిలేక

(ii) బ్రతికేదారిలేక

(iii) పొలాలు బీడుగా మారిపంటలు పండక పోవటంచేత.

(iv) చెఱువులు మొదలైన జలాశయాలు కలుషితమై త్రాగడానికి నీరు లేక.

(ఇ) ఖాళీలను సరైన పదాలతో పూరించవలెను: 4 x ½ = 2 మార్కులు

(1) పబ్బములన్ (2) బీడుగ (3) కాలుష్యమై (4) కర్మాగార

(ఉ) ఇచ్చిన పదాలకు అర్థాలు రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) మలినమగు (2) లేకుండడము

(ఋ) 'స్వార్థము తోడ' ... అన్న పద్యభావమును రాయవలెను 1 x 2 = 2 మార్కులు

## విభాగము III : ఉపవాచకం

Q.3 (అ) 'క' వర్గము నందలి పదములను 'చ' వర్గము వాటితో జతపరచవలెను: 4 x ½ = 2 మార్కులు

(1) దేశంలోని స్త్రీలు – ఆమెకెప్పుడూ రుణపడి ఉంటారు.

(2) ఆమెలోతైన ఆలోచనలు – భావనా పటిమకు, ధైర్యానికి నిదర్శనాలు.

(3) మహాత్మాఫులే వెలిగించిన – జ్ఞానజ్యోతి సావిత్రీబాయీఫులే

(4) సావిత్రీబాయి – ఆలోచనా పరురాలైన స్త్రీ.

(ఇ) సావిత్రీబాయి సేవారంగంలో సాధించిన ప్రగతిని విద్యార్థితన సొంతమాటల్లో 8–10 వాక్యాల్లో రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

## విభాగము IV : వ్యాకరణము

Q.4 (అ) ఇచ్చిన వాక్యములలో <u>రెండింటిని</u> సామాన్య/సంయుక్త వాక్యములుగా గుర్తించి రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) సంయుక్త వాక్యము (2) సామాన్య వాక్యము

(3) సంయుక్త వాక్యము

(ఇ) ఇచ్చిన పదములలో <u>రెండింటిని</u> విడదీసి, సంధిపేర్లను రాయవలెను. 2 x 1 = 2 మార్కులు

(1) పురుష + ఉత్తముడు = గుణసంధి

(2) మహా + అరణ్యము = సవర్ణదీర్ఘసంధి

(3) ఇట్లు + అనియె = ఉకారసంధి

(ఉ) ఇచ్చిన పదములలో <u>రెండింటికి</u> విగ్రహ వాక్యములు రాసి, అవి ఏసమాసములో రాయవలెను: 2 x 1 = 2 మార్కులు

(1) నాల్గు సంఖ్యగల మాటలు – ద్విగుసమాసము

(2) కోడి యొక్క కూత – షష్ఠీ తత్పురుష సమాసము

(3) మధుర మైనగానం – విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము

(ఋ) పద్య పాదాన్ని గణవిభజనచేసి, యతిస్థానం గుర్తించి, అది ఏ పద్యపాదమునకు చెందినదో రాయవలెను. 1 x 2 = 2 మార్కులు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| I I I | I U I | U I I | I U I | I U I | I U I | U I U |
| <u>కి</u> ని య | క చి త్త | గిం పు యొ | క <u>కీ</u> డు | ను నా దె | స లే దు | నే డు సూ |
| న | జ | భ | జ | జ | జ | ర |

గణములు: న, జ, భ, జ, జ, జ, ర

యతి: 1–11 అక్షరము (కి–కీ)

పద్యము : చంపకమాల

(లేదా)

'సీస' పద్య లక్షణాలు రాయవలెను.

(1) సీస పద్యము ఉపజాతికి చెందినది.

(2) ప్రతి పద్యము నందు నాలుగు పాదములుండును.

(3) ప్రతి పాదములోనూ ఆరు ఇంద్రగణాలు, రెండు సూర్యగణాలు ఉంటాయి.

(4) మూడవ గణం మొదటి అక్షరం యతిస్థానము

(5) ప్రాసనియమములేదు

(6) ప్రాసయతి చెల్లుతుంది.

(7) సీస పద్యం తర్వాత ఆటవెలది కాని, తేటగీతికాని ఉండవలెను.

(ఎ) ఇచ్చిన వాక్యం ఏ అలంకారమునకు చెందినదో గుర్తించి రాయవవెను: 1 x 2 = 2 మార్కులు

ఉపమాలంకారము.

(లేదా)

పదాలచివరగానీ, పాదాల చివరగానీ, ప్రాస పాటించినట్లయితే దానిని అంత్యాను ప్రాసలంకారం అంటారు.

ఉదా: ఆరునూరు గాని అగ్రారం పాడుగాని.

## విభాగము V : లేఖన నైపుణ్యాలు

Q.5 (అ) (1) లేదా (2) లలో ఒక లేఖను రాయవలెను: 1 x 5 = 5 మార్కులు

(అ) (1) నీవు చూసిన ప్రదేశం గురించి స్నేహితునికి/స్నేహతురాలికి లేఖ రాయవలెను.
(100–120 పదముల వరకు)

(లేదా)

(2) మీ ఇంట్లో జరిగిన దొంగతనం విషయాన్ని తెలుపుతూ పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు రాయవలెను:
(100–120 పదముల వరకు)

2 చిరునామాలకు – 2 మార్కులు
ప్రారంభమునకు – 1 మార్కు
విషయమునకు – 1 మార్కు
ముగింపునకు – 1 మార్కు
మొత్తం – 5 మార్కులు

(ఇ) ఇచ్చిన అంశాల ఆధారంగా కథను రాసి, నీతిని తెల్పవలయును: (100–120 పదముల వరకు) 1 x 5 = 5 మార్కులు

కథకు – 4 మార్కులు
నీతి – 1 మార్కు
మొత్తము – 5 మార్కులు

(ఉ) మీ ప్రాంతంలో జరిగిన మేళ గురించి ఇచ్చిన అంశాల ఆధారంగా నివేదిక రాయవలెను: 1 x 5 = 5 మార్కులు
(100–120 పదముల వరకు)

Q.6 (అ) ఒక సామెతను 100–120 పదములలో వివరించిరాయవలెను. 1 x 5 = 5 మార్కులు

(ఇ) ఇచ్చిన గద్యమును చదివి, ఐదు ప్రశ్నలను తయారుచేయవలెను: ఒక్కొక్క ప్రశ్నకు ఒక్కొక్క మార్కు కేటాయించబడును 1 x 5 = 5 మార్కులు

(ఉ) అంశాల ఆధారంగా వ్యాసం రాయవలెను (100–120 పదాలు): 1 x 5 = 5 మార్కులు